

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 5 మే 2024 పేజీలు 8

## ఆదరణ లేని...
# పాటిల్..!

- మోడీ సభ... డబ్బులు పంపిణీ తోనే ఆధారం
- బిజెపికి క్యాడర్ కరువు
- అభివృద్ధి ఏది అంటున్న జనం



వివరాలు 2లో

# ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

- ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్.
- అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మార్క్ పోలింగ్ పరిశీలన.
- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు.

**గీతం యూనివర్సిటీలో కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, మీడియా సెంటర్లను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు**





సంగారెడ్డి మేజర న్యూస్ ప్రతినిధి ; జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల ఏర్పాటు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు పనులు వేగంగా పూర్తి చేయాలనీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం నాడు జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలోని సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. జిల్లా కేంద్రం సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను శనివారం పరిశీలించారు.పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల సామాగ్రి, సిబ్బంది కి సంబంధించిన సంబంధించిన రవాణా ఏర్పాట్లు, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేలా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వివరాలు 2లో

## దేశవ్యాప్తంగా బీసీలను...
# ప్రోత్సహిస్తున్న రాహుల్ గాంధీ

- బిసి యువనేత నీలం మధును ఎంపీగా గెలిపించండి
- అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా బీసీలను ప్రోత్సహిస్తున్నారని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీల కులగణన చేపట్టనుందని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి తెల్లాపూర్ మున్సిపాలిటీ గద్దర్ ప్రాంగణంలో మే డే సభ, కాంగ్రెస్ లో చేరిక కార్యక్రమాన్ని మున్సిపాలిటీ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అదేవిధంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ స్వతంత్ర కౌన్సిలర్ కొల్లూరి భరత్, 200 మంది అనుచరులతో కలిసి మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వివరాలు 2లో

# రికవరీ ఫోన్ల అందజేత

## సిపి అనురాధ

- సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన వెంటనే సీఈఐఆర్ డాటా నమోదు చేయాలి.
- ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది.



వివరాలు 6లో

# ఆదరణ లేని... పాటిల్..!

మొదటిపేజీ తరువాయి...

రేగోడు సూర్య- మేజర్ న్యూస్: సేవా కార్యక్రమాల ముసుగులో ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన ఓ ప్రజా ప్రతినిధి కి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. పదేళ్లపాటు పదవిలో ఉండి కూడా అభివృద్ధిని.. ప్రజలను పట్టించుకోని వ్యక్తికి ఓట్లు ఎలా ఏ స్తామని ప్రశ్నిస్తున్నారు. వ్యాపార రంగంలో ఓ వెలుగు వెలుగుతున్న బీబీ పాటిల్ మొదటగా ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ పరిచయం అయ్యారు. అనంతరం టీఆర్ఎస్ నుంచి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. పదేళ్లపాటు వరుసగా జహీరాబాద్ ఎంపీగా ఉన్నా కూడా అభివృద్ధి జాడలేదని ప్రజలు చెప్తున్నారు. పదేళ్లపాటు పవర్ లో ఉన్నా కూడా ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపణలు ఉన్నాయి. ఒక మండలంలో కనీసం పదిమందినైనా గుర్తుపడతాడా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎప్పుడు పదవి ఆశే తప్ప.. పార్టీలు మారి ఉన్న పదవిని కాపాడుకునేందుకు ప్రయత్నాలు జోరుగానే సాగుతున్నాయి అన్న విమర్శలు ఉన్నాయి. ఆదరణ లేని పాటిల్ .. కేడర్ లేని బిజెపితో నాయకులు సతమతమవుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఏం చేయాలో తోచని దుస్థితిలో ఉన్న అ నాయకుడు.. కేవలం నరేంద్ర మోడీ సభ , డబ్బు పంపిణీ పైనే గెలుపు ఆశలు పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. తన దగ్గర నాయకులు తక్కువ పీఏలు ఎక్కువ అన్న ప్రచారం కూడా లేకపోలేదు. తన దగ్గరకు వచ్చే వ్యక్తులు ఎవరు ఎలాంటి వారు తెలియకుండా నాయకుడు మాట్లాడడం ద్వారా వెళ్లిన వ్యక్తులు ముక్కు పైన వేలేసుకుంటున్నట్లు తెలుస్తోంది. రేగోడు మండల కేంద్రం నుంచి మర్పల్లి వెళ్లే దారిలో కల్వర్టు నిర్మించాల్సి ఉన్న పట్టించుకోకపోవడంతో అనేకమంది ప్రయాణికులు ఇబ్బందుల పాలవుతున్నారు. ఇలాంటివి ఎన్నో సమస్యలు ఉన్నా పాటిల్ పట్టించుకోలేదని.. పదేళ్లుగా అభివృద్ధిని పట్టించుకోని పార్టీలను ఎలా గెలిపిస్తామనే ప్రజలు మండిపడుతున్నారు. తనను గెలిపిస్తే ఎక్కడ ఉంటాడో కూడా తెలియదని.. తమ గోడును ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధిని పట్టించుకోకుండా వ్యాపారాల కోసమే రాజకీయాల్లోకి వస్తే తగిన గుణపాఠం చెప్తాం అనే ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## కాంగ్రెస్ కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం



మర్కుక్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ మెదక్ లోకసభ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపుకు అందరూ సహకరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రజలందరూ కలిసి రావాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల పేదింటి బిడ్డ నీలం మధు గెలుపుకు శక్తివంచన మేరకు కృషి చేయాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ లోకసభ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా ఈ ప్రాంత అభి వృద్ధి చేసుకోవచ్చని, ప్రతి ఒక్క కాంగ్రెస్ నేతలు సైనికుడిలా పని చేయాలని పిలుపు నిచ్చారు.మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్, వెంకటేష్ గౌడ్, నర్సింలు, తదితరులు ఉన్నారు.

# దేశవ్యాప్తంగా బీసీలను... ప్రోత్సహిస్తున్న రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి... ఈ సందర్భంగా కౌన్సిలర్ భరత్ కు, అతని అనుచరులకు మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకున్న డబ్బుతో ఈ పార్లమెంట్ ఎన్నికలలో మనకు ముందుకు వస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను బిజెపికి తాకట్టు పెట్టి, తన కూతుర్ని విడిపించుకోవడానికి పార్లమెంట్ ఎన్నికల్లో ముందుకు వచ్చారని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి దుయ్యబట్టారు. ప్రభుత్వం కూలిపోతుందని ప్రకటిస్తున్న కేసీఆర్ మాటల వెనుక కుట్ర దాగుందని పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే తన ఎమ్మెల్యే సైతం తాకట్టు పెడతారని విమర్శించారు. అసలు రాజ్యాంగపరంగా ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా కూలిపోతుందన్న విషయం ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. దుబ్బాక ఎన్నికలలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు అనేక హామీలు వాగ్దానాలు చేశారని, అటు తరువాత అ హామీలు వాగ్దానాలు మరిచిపోయారని పేర్కొన్నారు. 25 ఏళ్లలో మెదక్ ప్రాంతాన్ని పట్టించుకున్న పాలకులు లేరన్నారు. ఇందిరా గాంధీ హయంలోనే మెదక్ అభివృద్ధి జరిగిందని చెప్పారు. ప్రసిద్ధిగాంచిన మెదక్ పార్లమెంటు నుంచి బిసి బిడ్డకు అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, ఈ ఎన్నికల్లో నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, పటాన్ చెరు కోఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, కొల్లూరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రవీందర్, కౌన్సిలర్లు సరిత శ్రీనివాస్ రెడ్డి, పావని రవీందర్, తూర్పు శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ గౌడ్, రాజేష్ గౌడ్, గుల్ల రవి, నవారి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, మయూరి రాజు గౌడ్, రాంసింగ్ నాయక్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, శశికళ యాదవ రెడ్డి, పసునూరి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

### పదేండ్లలో మీరేమి చేశారో చెప్పాలి

- ఎంపీ అభ్యర్థి నీలం మధు

ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ, సమానత్వం చూపే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని పదేండ్లలో మీరేమి చేశారో చెప్పాలని ఎంపీ అభ్యర్థి నీలం మధు గత పాలకులను ప్రశ్నించారు. పేదలకు భూములు, ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను ఎలాగైతే అమలు చేస్తున్నారో, దేశంలో కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలను అమలుతో అర్హులందరికీ న్యాయం జరుగనుందన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

- ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్.
- అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మార్క్ పోలింగ్ పరిశీలన.
- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు.

**గీతం యూనివర్సిటీలో కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, మీడియా సెంటర్లను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు**

మొదటిపేజీ తరువాయి...

### మాక్ పోలింగ్ పరిశీలించిన కలెక్టర్:

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సెక్టర్ అధికారులు , సహాయక సెక్టర్ అధికారులకు అంబేద్కర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన మాక్ పోల్ కార్యక్రమాన్ని కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటింగ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాకు పోలింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహణ వల్ల ప్రజలకు ఈవీఎంల పనితీరుపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఓటింగ్ సమయంలో సులువుగా తాము ఎంచుకున్న అభ్యర్థికి ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు . శత శాతం పోలింగ్ లక్ష్యంగా చేపట్టిన



అవకాహన కార్యక్రమాల్లో భాగంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### కౌంటింగ్ కేంద్రాల పరిశీలన.
### కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచెల భద్రతా ఏర్పాటు.

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జయ రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ కేంద్రాన్ని స్ట్రాంగ్ ఏర్పాటను రుద్రారం శివారులోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ సందర్భంగా గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ , మీడియా సెంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ సెంటర్ , స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచల భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు . కేంద్ర బలగాల అధ్వర్యంలో స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేపట్టిన ప్రజలు కౌంటింగ్ ప్రక్రియ కో అవసరమైన సిబ్బంది నియామకం అవసరమైన సామాగ్రి ఏర్పాట్లు పనులు పూర్తయినట్లు తెలిపారు. మీడియా సెంటర్ ద్వారా కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు మీడియా సెంటర్లో ఏర్పాటు చేయాల్సినట్లు , మీడియా సెంటర్ వద్ద జర్నలిస్టుల కావలసిన అన్ని రకాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు .

## భరత్ చారి ఆధ్వర్యంలో పాతబస్తీ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్

# నాయకులను ఘనంగా సన్మానించిన బిజెపి శ్రేణులు



జిన్నారం మేజర్ న్యూస్:భారతీయ జనతా పార్టీ బొల్లారం మున్సిపల్ శక్తి కేంద్ర ఇన్చార్జి భరత్ చారి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని పాతబస్తీ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసారు.రాష్ట్ర పార్టీ, బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు పాతబస్తీ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, కౌన్సిలర్ సరిత శ్రీకాంత్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు, 22వ వార్డు కౌన్సిలర్ పి.సరిత శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించి నరేంద్ర మోడి కి మద్దత్తు తెలుపాలని కోరారు.బి ఆర్ ఎస్ అభ్యర్థికి ఓటు వేయొద్దని బొల్లారంలో మనం అభివృద్ధి చూసుకున్నట్లయితే రోడ్లు, డ్రైనేజీలు, ఘోరమైన పరిస్థితిలో ఉన్నాయని, మిషన్ భగీరథ నీరు ఇంటింటికి నల్ల అన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తాగడానికి నీరు కూడా ఇవ్వని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఓటు ఎలా అడుగుతుందని ఆయన ఆవేదనా వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాం లో ఎక్కడ చూసిన భూకబ్జాలే, తెలంగాణ రాష్ట్రని అప్పులపాలు చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ నిరుపేదలకు ఇస్తానని హామీ ఇచ్చి ఇవ్వలేని ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే నిరుపేద ప్రజలు చాలా నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని బిజెపికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తోటి రఘునందన్ రావుని ఎంపీ గా గెలిపించాలని స్థానిక ప్రజలని కోరారు.ఈ కార్యక్రమంలో బొల్లారం టౌన్ అధ్యక్షులు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ పి.సరిత శ్రీకాంత్ రెడ్డి , జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి స్రవంతి రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు టీ.రవీందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అఖిల్, మాజీ ప్రధాన కార్యదర్శి రోహిత్ సింగ్,మున్సిపల్ పరిధిలోని శక్తి కేంద్ర ఇంచార్జిలు,భూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు, భారీ ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ వి.ప్రతాప్ రెడ్డి

# సేవలు చిరస్మరణీయం

## మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం మాజీ ఎంపీపీ స్వర్గీయ ప్రతాప్ రెడ్డి 22వ వర్ధంతి వేడుకలను శనివారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎంపీపీగా ప్రతాప్ రెడ్డి జిన్నారం మండల అభివృద్ధికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వి. వేణు పాల్ రెడ్డి, బీరప్ప యాదవ్, పార్టీ కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, శ్యామ్, రాము, బండారి, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప బస్తి'లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో

# పాల్గొన్న మాజీ వార్డ్ మెంబర్ యువత నాయకుడు టి. భాస్కర్

జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉద్రుతంగా కొనసాగుతోంది.బొల్లారం మున్సిపల్ పరిధిలోని 11'వ వార్డు బీరప్ప బస్తి'లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి యువత నాయకుడు, మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సకలజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.అనంతరం కాలనీ వాసులతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు, కాలనీవాసులు, రాజు, సింహాచలం, నవీన్, సాయి , ప్రశాంత్, దిలీప్, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పోచమ్మ బస్తి 19 వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

# పాల్గొన్న మున్సిపల్ యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉద్రుతంగా కొనసాగుతోంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 19'వ వార్డు పోచమ్మ బస్తి'లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి శనివారం యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సకలజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలనీలో మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్,రఫీ, నవీన్ రెడ్డి, వాసు , సింహాచలం , దిలీప్ , జైరాం , ఢిల్లీ , సాయి , మున్నా , ప్రసాద్ , మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వినాయక్ నగర్'లో నివసించే ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రాజు శుక్రవారం మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కాంగ్రెస్ యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబానికి అండగా నిలుస్తూ వి.వి.ఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచిన నాయకుడికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు సురేష్ , నారాయణ , విష్ణు, అప్పన్న , కాలనీవాసులు పాల్గొన్నారు.

## భరత్ చారి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ లొ స్ట్రీట్ కార్నర్ మిటింగ్



జిన్నారం మేజర్ న్యూస్:భారతీయ జనతా పార్టీ బొల్లారం మున్సిపల్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ భరత్ చారి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ పరిధిలోని స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసారు.రాష్ట్ర పార్టీ, బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు బొల్లారం లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ శుక్రవారం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, కౌన్సిలర్ పి.సరిత శ్రీకాంత్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు,22వ వార్డు కౌన్సిలర్ పి.సరిత శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడి కి మద్దత్తు తెలుపాలని కోరారు.కాంగ్రెస్, బి ఆర్ ఎస్ అభ్యర్థులకు ఓటు వేయొద్దని బొల్లారంలో మనం అభివృద్ధి చూసుకున్నట్లయితే రోడ్లు, డ్రైనేజీలు, ఘోరమైన పరిస్థితిలో ఉన్నాయని, మిషన్ భగీరథ నీరు ఇంటింటికి నల్ల అన్న టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం తాగడానికి నీరు కూడా ఇవ్వని బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు ఎలా అడుగుతుందని ఆయన ఆవేదనా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాం లో ఎక్కడ చూసిన భూకబ్జాలే, తెలంగాణ రాష్ట్రని అప్పులపాలు చేసిన ప్రభుత్వం టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్, ఇంటి స్థలాలు నిరుపేదలకు ఇస్తానని హామీ ఇచ్చి ఇవ్వలేని ప్రభుత్వం కాంగ్రెస్, టీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి టీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేస్తే నిరుపేద ప్రజలు చాలా నష్టపోతారని సరైన లబ్ధిదారులకు ప్లాట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మోసం చేసిన ప్రభుత్వాలు కాంగ్రెస్, టీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తోటి రఘునందన్ రావుని ఎంపీ గా గెలిపించాలని స్థానిక ప్రజలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బొల్లారం టౌన్ అధ్యక్షులు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి , జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి స్రవంతి రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అఖిల్, మాజీ ప్రధాన కార్యదర్శి రోహిత్ సింగ్,మున్సిపల్ పరిధిలోని శక్తి కేంద్ర ఇంచార్జిలు,భూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు, భారీ ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలి

### ఎన్నికల పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని సమీకృ ఓత కార్యలయుల సముదాయంలో గల ఏ-బ్లాక్ లో నిర్వహిస్తున్న ఈవిఎం కమీషనింగ్ ప్రక్రియ మరియు సిద్దిపేట నియోజకవర్గానికి సంభందించి పోన్నాల శివారులో గల ఇందూరు కళాశాలలోని డి-బ్లాక్ లో నిర్వహిస్తున్న ఈవీఎం మిషన్ల కమీషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మను చౌదరి తో కలిసి 06- మెదక్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి (ఐఎఎస్) క్షేత్ర పాలకుడు స్థాయిలో పరిశీలించారు. ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం కమీషనింగ్ చేసే సిబ్బంది విధులను అత్యంత పారదర్శకతతో నిర్వహించాలని తెలిపారు. ఈవీఎం మిషన్ల కమీషనింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత సీల్ చెయ్యడం, కంట్రోల్ యునిట్, బాలెట్ యూనిట్, వివి ప్యాడ్ యూనిట్ లను అనుసంధానం చేసి పూర్తి స్థాయిలో చెక్ చెసి సీల్ వెయ్యాలని సూచించారు. అలాగే ఈవీఎం ల డిస్ట్రిబ్యూషన్ చేసే ప్రక్రియ గుర్చి ఆయా నియోజకవర్గ ఎఆర్ఓ లకు కొన్ని సూచనలు చేశారు. పిఓ, ఎపిఓ లకు ఈవిఎం మిషన్లు డిస్ట్రిబ్యూషన్ రోజు వారికి ఎలక్షన్ ప్రక్రియ ఈవిఎం మిషన్ అనుసంధానం, మాక్ పోల్ ప్రక్రియ, ఎలక్షన్ లో ప్రతి ప్రక్రియ కు సంభందించిన సర్టిఫికెట్లను నింపే విధానం ఇతరత్రా పూర్తి ప్రక్రియ గుర్చి తెలపాలని సూచించారు. వీరి వెంట సిద్ధిపేట, గజ్వేల్ ఎఆర్ఓలు బన్సీలాల్, సదానందం తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన సంగారెడ్డి తెలంగాణా ఉద్యమకారులు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు తెలంగాణ ఉద్యమకారులు అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి సమక్షంలో, మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్యనారాయణ ఆధ్వర్యంలో నేడు కాంగ్రెస్ లో చేరారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీమతి కొండా సురేఖ వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు విజయం కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు, సిపిఎం నాయకులు చుక్కా రాములు, జయరాజు, బి . మల్లేష్, ప్రవీణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. నేడు కాంగ్రెస్ లో చేరిన వారిలో జడ్పీ కోఆప్షన్ సభ్యులు అమినొద్దీన్, ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎ. నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ జిట్టే రవీందర్ , నూతన్, జి. పండరి, అనంతసాగర్ ఎంపీటీసీ రేణుక ప్రభాకర్, అన్వర్, బీజేపీ కొండాపూర్ మండల్ సెక్రెటరీ మల్లెం లక్ష్మణ్, గౌస్, రాజమౌళి, పరమేష్, అశోక్, విజేందేర్, సోహెల్, అత్తర్, బాబా, మాసూద్ , కుశాల్, షన్వాజ్, హబేధా, శైబాజ్, జావీద్, ఆంజనేయులు, రహమాత్, బోయిని రమేష్, సోమశంకర్ మొదలగువారు పాల్గొన్నారు.



## రేబర్తిలో చలివేంద్రం ప్రారంభం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ శనివారం గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ మాధవ్ యాదవ్ మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా మండుటెండలు విపరీతంగా ఉండడంతో ప్రజల దహనం తీర్చడానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు నీటిని వృధా చేయకుండా చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, ఆశా కార్యకర్తలు యశోద, కవిత, కనకలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్, మేకల కనకయ్య ముదిరాజు



మర్కుక్ మేజర్ న్యూస్ : మండలంలోని పాములపర్తి గ్రామంలో కోనమైన ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్ మరియు మర్కుక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో చెక్కలి రాములు, పోచగౌడ్,సుధాకర్,కిష్టయ్య, నర్సింలు,కృష్ణ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ రికార్డులను నర్సరీలను పరిశీలించిన డీఎల్‌పిఓ



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి, బెక్కల్, దూల్మిట్ట, గ్రామాల గ్రామపంచాయతీల రికార్డులను, గ్రామంలోని నర్సరీలను డి.ఎల్.పి.ఓ వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని నర్సరీలలో పెంచుతున్న మొక్కలకు ఎప్పటికప్పుడు సస్యరక్షణ అందిస్తూ మొక్కలను కాపాడాలని వేసవి కాలం దృష్ట్యా నాటిన మొక్కలు ఎండిపోకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ కి సంబంధించిన రికార్డ్ లను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు సిద్దేశ్వరి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు గెలుపు కోసం ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశం

## –పాల్గొన్న పులిమామిడి రాజు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని పిఎస్ఆర్ గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన సిపిఐ(ఎం ) పార్టీ కామ్రేడ్ నాయకుడు జయరాజ్ అధ్యక్షతన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ను గెలిపించడానికి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కొండా సురేఖ, టి.ఎస్ ఐఐటి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సి.పి.ఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్క రాములు, తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు హాజరైనారు. ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ కామ్రేడ్స్ ఎల్లప్పుడూ శ్రమ జీవులని, వారి జీవితాలు బాగు పడాలంటే మన పేదింటి ముద్దు బిడ్డ హమాలి పని చేసిన, ఒక సైకిల్ షాప్ నందు పనిచేసిన, ఒక కంపెనీలో పనిచేసిన కార్మికుల కష్టాలు తెలిసిన మన నీలం మధుని చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆర్ సత్యనారాయణ గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారులను అణగదొక్కిందని, ఉద్యమం కోసం బలిదానాలు చేసిన ఒక్క కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేదని మండిపడారు. తెలంగాణా ఇచ్చింది సోనియా గాంధీ అని వారుగుర్తు జేశారు. కెసిఆర్ చేసిన మోసాలకు తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టారని కావున సామాజిక న్యాయం పాటించే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నీలం మధును గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీలో చేరానన్నాడు. ఈ కార్యక్రమంలో మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో వెంకట్రాంరెడ్డి దే విజయం



మర్కుక్ మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ మెదక్ లోకసభ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. శనివారం మండల పరిధిలోని చేబర్తి గ్రామాలలో మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎంపీపీ పాండుగౌడ్, జడ్పిటీసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో భారాస నాయకులు ప్రతి గడపకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో కర్ర పత్రాలు ప్రతి ఇంటికి పంచుతు బీఆర్ఎస్ పార్టీ సంక్షేమా అభివృద్ధి పథకాలను ప్రజాలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ అశోక్, రాందాస్ గౌడ్, మేకల కనకయ్య,సంతోష్ రెడ్డి,తాజా మాజీ ఉపసర్పంచ్ స్వామి,బాల్ నర్సయ్య,రాములు గౌడ్,కనకయ్య,భాస్కర్,గాలయ్య, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం

## పాల్గొన్న నియోజకవర్గంలోని బూత్ లెవెల్ ఏజెంట్లు



జిన్నారం మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గం'లోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. రామచంద్రపురం పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఎన్నికల సందర్భంగా పలు అంశాలపై బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ఏజెంట్లు, సోషల్ మీడియా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి , ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షుల్లు నర్సింహా రెడ్డి , జిన్నారం మండల్ బ్లాక్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి , కోప్షన్ సభ్యులు మునీర్ , స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రాజు , చక్రపాణి , దిననాథ్ , లక్ష్మన్, కాంగ్రెస్ పార్టీ యువకులు తహీర్ గారు, శంకర్ ,టి. భాస్కర్ , శ్రీను , దిగంబర్ , జబీర్ , ఇమ్రాన్ , నవీన్ రెడ్డి , ప్రవీణ్ , భార్గవ్ , జైరాం , సాయి , నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, పాల్గొన్నారు.

# పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో శనివారం నాడు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డికి మద్దతుగా సదాశివపేటలోని 11వ వార్డు ఇన్చార్జి చంద్రశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 11వ వార్డు ఇన్చార్జి చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఉన్నత చదువులు చదివిన వ్యక్తి మన ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 ఏళ్ల పాటు సేవలందించి అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారన్నారు. ఒకవైపు అధికారిగా సేవలందిస్తూనే మరోవైపు సహాయం కోరి వచ్చిన వారికి అండగా నిలిచే వ్యక్తి వెంకటరామిరెడ్డి అని పేర్కొన్నారు. తన సొంత నిధులతో 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటు చేసి పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తానని నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించడంతోపాటు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఉద్యోగా మేళాలు యువత కలల సహకారం చేసేలా నిర్వహించే వ్యక్తి వెంకటరామిరెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకుల పాండు మక్బూల్ ప్రభు సత్తన్న మురళి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి స్పందన

## మెదక్ పార్లమెంటు సభ్యుడు వెంకటరామిరెడ్డికి లక్ష మెజార్టీ గెలుపు ఖాయం

### తూప్రాన్‌లో నేడు వారి రోడ్ షో



తూప్రాన్ మేజర్ న్యూస్. గత పది రోజుల నుండి తమ పార్టీ కార్యకర్తలు గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి ఎన్నికల ప్రచారాలకు ఊహించని స్పందన లభిస్తున్నట్లు వెంకట్రాంరెడ్డి లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త ఏలేటి రాధా కిషన్ శర్మ పేర్కొన్నారు. తూప్రాన్ లో ఆదివారం సాయంత్రం మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొనే రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తూప్రాన్ ఉమ్మడి మండలంలోని పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు శనివారం సాయంత్రం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని ఆయన చెప్పారు అసెంబ్లీ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పిట్టలదొర మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్ష పార్టీలపై పిట్ల పురాణంతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలో కు తగిన గుణపాఠం చెప్పాలని భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని కోరారు ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్ పార్టీ నాయకులు ర్యాకల శేఖర్ గౌడ్ సత్యనారాయణ గౌడ్, బాబుల్ రెడ్డి, సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పోయిన సెల్‌ఫోన్ అప్పగింత




పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ఇటీవల రమేష్ అనే వ్యక్తి పోగొట్టుకున్న సెల్ఫోన్ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి తిరిగి అప్పగించినట్లు ఎస్ఐ.శంకర్ శనివారం తెలిపారు. రమేష్ ఇటీవల తన సెల్ఫోన్ను పోగొట్టుకున్నాడు. దీంతో అతడు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా పోలీసులు ఐఎంఈఐ నంబర్, ఆధార్నెంబరు, సీఈఐఆర్ ద్వారా గుర్తించి ఫోన్ అప్పగించారు. ఈ మేరకు రమేష్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమ సెల్ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే తమ వివరాలతో పోలీస్టేషన్లో పిర్యాదు చేయాలని ఎస్ఐ సూచించారు.

# రికవరీ ఫోన్ల అందజేత

మొదటిపేజీ తరువాయి...

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : 2023 ఏప్రిల్ 20 నుండి ఈ నెల 4 వరకు దొంగిలించబడిన, పోగొట్టుకున్న 660 సెల్ ఫోన్లను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు శనివారం రోజున పోలిస్ కమిషనరేట్ లో సిపి అనురాధ బాధితులకు అప్పగించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... ఫోన్ దొరికిన బాధితులు బంధువులలో, గ్రామాలలో స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 4 వరకు జిల్లాలో సీఈఐఆర్ పోర్టల్ 2210 మంది సెల్ఫోన్ పోయినట్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. అందులో నుండి 660 సెల్ ఫోన్లు రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. మిగతా ఫోన్లు కూడా త్వరలో ట్రేస్ ఔట్ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకండి.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయిందన్నారు. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా.. ఎక్కడైనా పోగొట్టు. కున్నా.. ఎవరైనా దొంగిలించినా.. ఆ బాధ వర్ణనాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్). సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.

## సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి

కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనీ అన్నారు. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలనీ లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి లిలిలి.ఇభతిట.ఐనీల.తిని అనే వెబ్సైట్లో లాగిన్ కావాలన్నారు. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ అనే లింకై క్లిక్ చేసి, సెల్ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలనీ సూచించారు.దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలన్నారు. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలనీ ఇదంతా.. పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుందన్నారు. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చునని అన్నారు. ఏ కంపెనీ మొబైల్ అయినా సీఈఐఆర్ విధానం 24 గంటల్లోపు ఫోన్ పని చేయకుండా చేస్తుందన్నారు.సెల్ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అక్/ ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేసి.. ఐడీ నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుందని తెలిపారు.

### సీఈఐఆర్ వెబ్సైట్ పై అవగాహన కార్యక్రమాలు.

సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం: సెల్ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరికీ సీఐఈఆర్ గురించి తెలిసేలా పోలీస్ స్టేషన్లో, సర్కిల్ పరిధిలో, డివిజన్ పరిధిలో బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.సెల్ఫోన్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించి సీఈ ఐఆర్ అప్లికేషన్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫోను పెద్దదైన చిన్నదైనా అందులో ఉన్న డాటా చాలా ముఖ్యమని ఇప్పుడు ఆన్లైన్ ట్రాన్జక్షన్స్ ప్రతి ఒక్కరు కూడా సెల్ఫోన్ ద్వారానే చేయడం జరుగుతుందన్నారు. ఫోన్ ఎక్కడ పడిపోయినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సీఈఐఆర్ పోర్టల్ లో డాటా ఎంట్రీ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. పోయిన ఫోను మళ్లీ దొరకదు అనుకున్న ఫోను. పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు పోలీస్ కమిషనర్ కు, పోలీస్ సిబ్బందినికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది స్వప్న, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## తెలుగు రాష్ట్రాలలో మండుతున్న ఎండలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలుగు రాష్ట్రాల్లో ఎండలు తీవ్రతంగా ఉన్నాయి మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య సూచించారు ఉమ్మడి మెదక్ జిల్లాలోనే 46 డిగ్రీల ఉష్ణోగ్రత ఎక్కువగానే ఎండలు బారీ నుంచి అతి భారీగా మండుతున్నాయి ప్రజలు అవసరమైతే తప్ప బయట తిరగకూడదని తెలిపారు దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలి ప్రయాణాలలో తాగునీటిని వెంట తీసుకెళ్లాలి నీటి శాతం ఎక్కువగా ఉంటే పండ్లు కూరగాయలు తినాలి ఎండలో బయటకు వెళ్తే గొడుగు టోపీ ఎలిమెంట్ వంటివి ఉపయోగించుకోవాలి చల్లని నీరు తాగకూడదు మరియు పగటివేలలో కాకుండా ఉదయం సాయంత్రం వేళ్లలలో బయటకు వెళ్లాలి అని సూచించారు అల్కహాల్ టీ కాఫీలు ఎక్కువగా తాగకపోవడం ఆరోగ్యానికి మంచిదని తెలిపారు

## అదనపు ఈవీఎంల రెండవ రాండమైజేషన్

### : జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల సాధారణ పరిశీలకులుసమీర్ మాధవ్ కుర్కోటి రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో రెండవ ఈవీఎం ల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ పేర్కొన్నారు.పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మెదక్ పార్లమెంట్ స్థానానికి 44 మంది పోటీలో ఉన్నందున( 01) నోటా ఎన్నికల సంఘం కేటాయించిన అదనపు ఈవీఎం లకు నియోజక వర్గాల వారీగా మెదక్ నర్సాపూర్ , సిద్దిపేట , సంగారెడ్డి దుబ్బాక , పటాన్ చెరువు, గజ్వేల్ లోని పోలింగ్ కేంద్రాలకు 3 బ్యాలెట్ యూనిట్లు, 01 కంట్రోల్ యూనిట్లు ,01 వి.వి.ప్యాట్లు రెండో విడత రాండమైజేషన్ ను ఈ ఎం ఎస్ సాఫ్ట్ వేర్ ను వినియోగిస్తూ ఆన్లైన్ లో జిల్లా ఎన్నికల అధికారి శుక్రవారం ఎన్నికల , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 34 మెదక్,37- నర్సాపూర్,33- సిద్దిపేట్,41- దుబ్బాక,42- గజ్వేల్,39- సంగారెడ్డి,40- పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గాలకు 2124 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం బ్యాలెట్ యూనిట్లు 7961 బ్యాలెట్ యూనిట్లు (125 శాతం),కంట్రోల్ యూనిట్లు2652 ( 125 శాతం), వివి ప్యాడ్స్ -2970 (140 శాతం) రెండవ రాండమైజేషన్ ద్వారా ఎన్నికల నిబంధనల మేరకు ఆయా నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా అదనపు ఎన్నికల అధికారి /అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికలు 2024, నియమావళి అమలులో బాగంగా శనివారం ఆర్డిఓ మెదక్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో జిల్లా అదనపు ఎన్నికల అధికారి/అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు ,తన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పద్దతిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.వేలుకు సిరా చుక్క చూపిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటు ను వినియోగించుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జిల్లా 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని , మే 13 న ఓటర్లు ,తమకు కేటయించిన పోలింగ్ కేంద్రాల్లో కి వెళ్లి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.



## వెంకటగిరిలో మెట్టుస్ కిచెన్ ఫ్రీ హెూమ్ డెలివరీ ఫుడ్

**- పార్టనర్స్ గా జోమోటో, స్విగ్గీ - శేఖాహారులకు ప్రత్యేక వంటకాలు**

**- ఎండీ ప్రశాంత్ సుగ్గల సారథ్యంలో ఆహార్రపియులకు సరికొత్త రుచులు**



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆహార్రపియులకొరకు సంతృా ఎప్తికరమైన వంటకాలతో వెంకకగిరి లో మెట్టుస్ కిచెన్ ముందుకు వచ్చింది. వెంకటగిరి గణేష్ మండపం వెనుక లైన్ లో ఏర్పాటు చేసినమెట్టుస్ కిచెన్ కి విశేష ఆదరణ కనబడుతుంది. మెట్టుస్ కిచెన్ ఎండీ ప్రశాంత్ సుగ్గల సారథ్యం లో శేఖాహారులకు ప్రత్యేక వంటకాలు అందిస్తూ మాంసాహారులకు అన్ని రకాల వంటకాలతో ముందుకొచ్చింది. అద్భుతమైన ఫుడ్ అందుబాటులో ఉండటం తో జోమోటో, స్విగ్గీ మెట్టుస్ కిచెన్ నీ ఫుడ్ పార్టనర్ గా ఏర్పాటు చేసుకొని ఆహార్రపియులకు రుచికరమైన వంటకాలు అందిస్తుంది.

## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం : జగదీశ్వర్ గౌడ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ లో కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందుతాయన్నారు.చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కేంద్రంలోని బీజేపీ మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేస్తోందని దుయ్యబట్టారు. ప్రధాని మోదీ కోటి ఉద్యోగాలు అంటూ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాసానికి మద్దతుగా మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఇంటింటి ప్రచారం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ టిఎన్జిఓస్ కాలనీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బీఆర్ఎస్ కార్యకర్తలు,ముఖ్య నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలందరూ ఆలోచించి మే 13న జరిగే ఎన్నికల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు తదితరులు ఉన్నారు.

## కొండా సమక్షంలో బిజెపిలోకి చేరికలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ భారతీయ జనతా పార్టీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చెందిన సుమారు వంద మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు సర్పంచ్ స్వర్ణలత సుదర్శన్ నాయకత్వంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశము మొత్తం నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడానికి సంకల్పించిందన్నారు. ఆయన నాయకత్వంలోని భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా అభివృఎద్ధి చెందిందని, 2047 నాటికి ప్రపంచంలో అగ్రరాజ్యంగా భారతదేశం ఆవిర్భవించబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నుంచి 2 లక్షల భారీ మెజారిటీతో తనను ప్రజలు గెలిపించబోతున్నారని బిజెపి నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి ఆ మెజార్టీని భారీగా పెంచాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణలో ఇకపై భవిష్యత్తు లేదని రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తెలంగాణలోని ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## దానం నాగేంద్ర కు మద్దతుగా యూసుఫ్ గూడాలో నవీన్ యాదవ్ పాదయాత్ర

### అడుగడుగునా హారతులు ఇచ్చిన మహిళలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జుబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి.దానం నాగేందర్ కి మద్దతుగా జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ వి.నవీన్ యాదవ్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇస్తూ నవీన్ యాదవ్ స్వాగతం పలికారు. శనివారం యూసుఫ్గూడ చెక్పోస్ట్, కృాఎష్ణ నగర్ 'ఏ' బ్లాక్, ఎల్ ఎన్ నగర్, గణపతి కాంప్లెక్స్, యూసుఫ్గూడ బస్తీ, శ్రీ కృాఎష్ణ నగర్, వెంకటగిరి ప్రాంతాల్లో నిర్వహించిన పాదయాత్ర లో విశేష స్పందన కనబడింది. స్థానిక నాయకులు ఇ ఎల్ రామయ్యా, వెంకట్ రెడ్డి, గాలయ్య, ఆనంద్, ఖాలీద్, సలీమ్, యశ్వంత్. మల్లిఖార్జున్, బుజ్జి, తదితరులతో పాటు బస్తీ నాయకులు, మహిళా సంఘాలు, శ్రేయోభిలాషులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. నవీన్ యాదవ్ పాదయాత్ర ఆధ్యాంతం ఆసక్తికరంగా సాగింది. ప్రతి ఒక్కరూ నవీన్ నీ వెంటే మేము అంటూ చెప్పడం , నవరన్ వెంట నడవడం కృాఎష్ణ నగర్ ఒక్కసారిగా కాంగ్రెస్ మయం అయ్యింది.

## హెల్త్ కేర్ రంగంలో అపార అవకాశాలు

**-ఐహెచ్ఎంఆర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్ అన్సారి**

**-హెల్త్ కేర్ రంగంలో అపార అవకాశాలు**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఉన్నాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మేనేజ్మెంట్ రిసెర్చ్ (ఐహెచ్ ఎంఆర్) అసోసియేట్ ప్రొఫెసర్ షంసుజమాన్ అన్సారీ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వైద్యరంగంలో ఉపాధి అవకాశాలు, సంస్థ అందిస్తున్న కోర్సుల వివరాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ప్రదీప్ కుమార్ తో కలిసి నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ డాటా సైన్స్ కోర్సు బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైరస్ల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో హెల్త్ వర్కర్ల అవసరం పెరుగుతుందని అన్నారు. దీంతో ఆ రంగంలో విస్తృాఎతమైన అవకాశాలు పెరిగాయని చెప్పారు. వైద్యరంగంలోని కొరతను తీర్చేందుకు తమ సంస్థ ఎప్పటికప్పుడు నూతన కోర్సులను ప్రవేశపెడుతుందని చెప్పారు. ఇందులో భాగంగానే ఏఐ ఆధారిత కోర్సును ప్రవేశపెట్టినట్టు చెప్పారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ కోర్సు కు అర్హులని అన్నారు. రెండు సంవత్సరాల కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు దేశంలోనే కాక విదేశాల్లో సైతం మంచి అవకాశాలు ఉంటాయని చెప్పారు.కనీస డిగ్రీ విద్యార్హతతో తాము అందిస్తున్న కోర్సులలోశిక్షణ పొందిన వారుదేశంలోని అత్యుత్తమ వైద్య సంస్థల లో ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఉత్తమ వెబ్ సైట్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## దానం మా ప్రాణం... గెలుపు తథ్యం

### ఇంటింటా ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ దంపతులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపించాలని హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మా లక్ష్మి రామన్ గౌడ్ దంపతులు కరపత్రాలతో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. శనివారం కార్యకర్తలు, నాయకులతో కలిసి డివిజన్లోని రాజ్ మహల్ లా, రామ్ కోటి, నజీర్ బాగ్, బోయబస్తి, రామారావు నగర్, రెడ్డి కాలనీలో కార్పొరేటర్ కరపత్రాలను అందజేస్తూ.. చేతి గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మహిళలు ఎంతో హుషారుగా గడపగడపకు వెళ్లి హస్తం గుర్తును చూపిస్తూ అక్కా, చెల్లి, పిన్ని అంటూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ మాట్లాడుతూ... దానం నాగేందర్ ఎమ్మెల్యేగా ఖైరతాబాద్ నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పథంలో నడిపించిన విషయం ప్రజలందరికీ తెలుసునని అన్నారు. డివిజన్లోని ప్రజలకు ఎప్పుడు ఏ అవసరము వచ్చిన నేనున్నానంటూ అండగా నిలిచిన నాయకుడు నాగేందర్ అన్నారు. డివిజన్లో అభివృాఎద్ధి శరవేగంతో జరగాలంటే ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ గలవాలని విజ్ఞప్తి చేశారు. దానం నాగేందర్ మన ప్రాణమని.. సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా హిమాయత్ నగర్ నుంచి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని అన్నారు. దానం గెలుపుతోనే నగరంలో కాంగ్రెస్కు పూర్వవైభవం వస్తుందని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఉప్పెనల తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో, మూడు రంగుల జెండాలతో వీధులన్నీ కాంగ్రెస్ మయం అయ్యాయి. నాయకులు కార్యకర్తలు కొత్త పాత లేకుండా కలిసిపోయి ఐక్యమత్యంగా ప్రచారం నిర్వహించారు. వీరందరినీ సమన్వయం చేస్తూ కార్పొరేటర్ దంపతులు ప్రచారాన్ని ఉషారుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు బూతు స్థాయి నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎన్ని జనరేషన్స్ మారినా హెచ్ఐవి పై ఇప్పటికీ ఎన్నో అపోహలు, అనుమానాలు ఉన్నాయి. ఎంత చదువులు చదివినా వారిని పక్కన పెడుతోంది సమాజం. అందుకే సొసైటీలో ఉన్న ఇలాంటి అపోహలను తొలగించేందుకు నిరంతరం కృాఎషి చేస్తోంది హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్. దీనిలో భాగంగానే ఇవాళ డిజైర్ సొసైటీలో ఎపిక్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సాయంతో ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహించింది. సంగారెడ్డి, సదాశివపేట, మెదక్,రంగారెడ్డి, మేడ్చల్, నీలోఫర్ ఏరియాల నుండి వచ్చిన దాదావు 200 మంది హెచ్ఐవి భాదితుల కోసం 25 రకాల మిల్లెట్స్ తో కూడిన న్యూట్రిషన్ కిట్స్, స్కూల్ బాగ్స్ , స్టేషనరీ కిట్స్ ఇచ్చింది, ఆడపిల్లలకు(ఇన్నర్ వేర్స్,సానిటరీ నాప్కిన్స్,డేటాల్ సోప్స్, మిల్లెట్ మిక్స్ తో కూడిన హైజీన్ కిట్స్ ను కానుకగా ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఎపిక్ టీమ్ సభ్యులు లక్ష్మి , జై ,కిషోర్ పాల్గొన్నారు. బాధితులకు మేము ఉన్నామనే భరోసా ఇచ్చారు. ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు పౌష్టికాహారం సరిగా లేకపోవడం వలన బలహీన పడుతున్నారని తద్వారా మరణం బారిన పడే ప్రమాదం ఉందన్నారు. అందుకే ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.



కాప్రా మేజర్ న్యూస్ : తమ స్థలంలో అర్చ్ నిర్మించుకుంటే కాప్రా సర్కిల్ మున్సివల్ అధికారులు తమకు ఎలాంటి సమాచారం నోటీసులు ఇవ్వకుండ ఏకపక్షంగా కూల్చివేసిన కాప్రా సర్కిల్ జీహెచ్ఎంసి అధికారులపై తాము కోర్టుకు వెలుతామని స్థల యాజమానులు తాళ్ల కిష్టమ్మ కాలనీ అధ్యక్షుడు తాళ్ల అజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. . శనివారం కుషాయిగూడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుషాయిగూడలో సర్వేనెంబర్ 259, 261,263,265 మాతాతకు చెందిన ఏడు ఎకరాల ముప్పాయి ఐదు గుంటల స్థలం ఉందని ఈస్థలంకు 2015లో తాళ్ల కిష్టమ్మ కాలనీగా రిజిస్టర్ చేశామని అందుకు సంభదించి అర్చ్ నిర్మాణం కోసం దరకాస్తు చేసుకోగా అధికారులు తిరస్కరించారని తెలిపారు. వెంటనే తాము హైకోర్టుకు వెల్లి అర్చ్ నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలని కోరగా హైకోర్టు న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారని. తెలిపారు. గత నాలుగు నెలలుగా కాప్రా సర్కిల్ అధికారులు అనుమతి ఇవ్వక రద్దు చేయాక కాలయాపన చేశారని ఇ విషయమై పలుమార్లు అధికారులును వివరణ కోరిన స్పందిచకపోవడంతో మున్సిపల్ చట్టం ప్రకారం నెల రోజులలో అనుమతి ఇవ్వకపోతే డిమ్డ్ పర్మిషన్ వస్తుందని వారు తెలిపారు. అట్టి పర్మిషన్ తో తమ స్థలంలో నిర్మించుకుంటున్న అర్చు అధికారులు కూల్చివేశారని వారిపై కోర్టుకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో తాళ్ల ఆనంద్ గౌడ్, గిరిధర్ గౌడ్, మృాఎత్యుంజయ్ గౌడ్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : మాదిగలకు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అన్యాయానికి రిజర్వేషన్ పార్లమెంట్ సీట్లలో ఒక్క సీటు కేటాయిం చకపోవడానికి నిరసిస్తూ గౌరవ శ్రీ మందకృాఎష్ణ మాదిగ అన్న గారి ఆదేశాల మేరకు ఈరోజు ధర్నా చౌక్ లో మహాధర్న కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఖైరతాబాద్ నియోజకవర్గం హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపల్లి శివకుమార్ గారి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మహిళలు వెళ్లడం జరిగింది

# విద్యతోనే జీవితాల్లో వెలుగు

- గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో
- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి.



గజ్వేల్ / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల 15 వ వార్షకోత్సవం శనివారం నాడు స్థానిక లక్ష్మణ్ గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భగా ముఖ్య అతిథిగా ఆచార్య వెల్దండి నిత్యానంద రావు (ఉస్మానియా యూనివర్సిటీ) మాట్లాడుతూ విద్యార్థినులకు జీవితం లో మంచి స్థాయి లో ఉండాలంటే క్రమశిక్షణ, ఓర్పు, ఉదత్తత, సంయమనం , మంచి ఆలోచన విధానం ఉండాలని , మనిషిని మనిషిగా గుర్తించాలని, ధర్మంతో మెలగాలని వివరించారు. లక్ష్యం అనేది ఏర్పర్చుకున్నప్పుడే మనిషి తప్పు చేయడనే విషయం తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా శశి విద్యార్థినిలు కళాశాలలో గొప్ప ఉత్తీర్ణత శాతం 84% సాధించారని కళాశాల అధ్యాపకుల కృషి అమోఘంగా ఉందని అభివర్ణించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ పట్టణంలో సుమారు 170 కోట్ల రూపాయలతో నిధులతో బాలికల బాలుర ఎడ్యుకేషన్ హబ్ నీ ఏర్పాటు చేయడం జరిగిందని, కెసిఆర్ మానస పుత్రిక అయిన కేజీ టు పీజీ ఉచిత విద్య పథకం సఫలీకృతం అవుతుందని, గజ్వేల్ పట్టణంలో బాలుర బాలికల ఎడ్యుకేషన్ లో చేరి ఉన్నతమైన నాణ్యమైన కార్పొరేట్ విద్యను పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గౌరవం ఇచ్చి, తోటి స్నేహితులతో సంబంధాలు కలిగి ఉండాలని కళాశాలలో ఉత్తీర్ణత పెంచి గౌరవాన్ని కాపాడాలని కోరారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ కే పద్మావతి నారాయణఖేడ్ సమస్యలు ఎదురైనప్పుడు కృంగిపోకుండా ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలని మన విజ్ఞానాన్ని పాజిటివ్ గానే ఉపయోగించాలని జీవిత విలువలను పాటించాలని వర్ణిస్తూ ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే మనల్ని కాపాడుతుందని వివరించారు. డాక్టర్ శైలజ సిపిడిసి సభ్యులు విద్యార్థుల నిర్దేశించి చదివితే పరిమితం కాకుండా సమాజంలో ఉన్న సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు అంతేకాకుండా పుస్తకాలు అసలైన స్నేహితులని వివరించారు. పరమేశ్వర చారి మధుసూదన్ ,లక్ష్మణ్ సి పి డి సి సభ్యులందరూ టాపర్స్ గా నిలిచిన కళాశాల విద్యార్థినిలకు గోల్డ్ మెడల్స్ తో గౌరవించారు డాక్టర్ శైలజల రూపాయలు సాధించిన వారికి అందించారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ముత్యాలు ఆటపాటలు అందరినీ అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మంజీర నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి దేహం లభ్యం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : గుర్తుతెలియని ఒక వ్యక్తి మృతి దేహం సిరూర్ గ్రామ శివారులో గల మంజీర నది లో లభమైంది. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సిరూర్ గ్రామ శివారులో గల బ్రిడ్జి వద్ద ఓ గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది తెలిపారు వయసు 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుందని, ఆయనకు వైట్ కలర్ షర్ట్ ఉన్నది, వయసు అందజా 25 నుంచి 35 సంవత్సరాలు మధ్యలో ఉంటుంది. బ్లాక్ కలర్ ప్యాంట్ కలిగి ఉన్నది. ఈ మేరకు గుర్తుతెలియని వ్యక్తి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. మృతిని వివరాలు ఎవరికైనా తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ( ఎస్ఐ 8712656770, జహీరాబాద్ రూరల్ సీఐ 8712656732) సమాచారం అందించాలని కోరారు.

# నీలం మధుకు మద్దతుగా ప్రచారం చేసిన : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## బైక్ ర్యాలీ, రోడ్ షో



గజ్వేల్ /సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా జగ్గారెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలోని ప్రముఖ కాలనీలు, ప్రధాన రహదారి, మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీల మీదుగా దాదాపు రెండు గంటలకు పైగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ రాబోయే రోజుల్లో మరింతగా మేలు చేసే పథకాలను అమలు చేయనుందని తెలిపారు. పేదింటి బిడ్డ అయినా ఎంపీ అభ్యర్థిని నియోజకవర్గంలో అత్యధికంగా 25 వేల మెజారిటీతో గెలిపించాలని జగ్గారెడ్డి కోరారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి పనులను తన వంతు బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి,ఎలక్షన్ రెడ్డి, భూం రెడ్డి, చిట్టి దేవేందర్ రెడ్డి, ఆంక్ష రెడ్డి,గాడిపల్లి భాస్కర్, ఉమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న మెదక్ జిల్లా ఎస్.పి బాలస్వామి ఐ.పి.ఎస్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి :. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో జిల్లా ఎస్.పి డా..బి.బాలస్వామి ఐ.పి.ఎస్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ..బి.బాలస్వామి ఐ.పి.ఎస్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యం ఉన్నదని ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికల్లో పౌరులు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. అలాగే బాయ్స్ జూనియర్ కాలేజీ మెదక్ నందు ఏర్పాటు చేసిన



ఈవీఎం కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్నా భద్రత సిబ్బందికి పలు సూచనలు చేయడమైనది. అలాగే ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది వారికి భద్రత కల్పిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, ఎన్నికల నిర్వహణ గురించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో .కె.రమాదేవి ,మెదక్ డి.ఎస్.పి డా .రాజేష్ ,మెదక్ యం.ఆర్..ఓ .శ్రీనివాస్,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘణపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మేకల భాస్కర్



మేజర్ న్యూస్,నంగునూర్:- నంగునూరు మండలం ఘణపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేకల భాస్కర్ ను నియమిస్తూ శనివారం టీపీసీసీ సంయుక్త కార్యదర్శి దేవుల పల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్ లు నియామక పత్రాన్ని భాస్కర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన మోసాలకు ప్రజలు విసిగిచెంది శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఓడించారని పేర్కొన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా రాదన్నారు. పార్టీలో పదవి ఉన్నా లేకున్నా క్రమశిక్షణతో పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అచ్చిన సత్తయ్య, చెలికాని యాదగిరి,బాగు శ్రీకాంత్,జంగిటి శ్రీనివాస్, అనరాజు నాగరాజు,చేర్యాల బాలయ్య ,శ్రీకాంత్,బండారి రాజు,నాగరాజు ,తిరుపతి, ఆరెపల్లి సురేష్, శ్రీనివాస్ రెడ్డి, గోనెపల్లి రాజు, కృష్ణ,యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,